## సభా స్థలిలో పనులు ప్రారంభం



నర్సాపూర్‌లోని సభా స్థలిలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

నర్సాపూర్, నవంబర్ 13: ఈ నెల 16న ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా సభాస్థలిలో పనులను ముమ్మరం చేశారు. నర్సాపూర్, వెల్దుర్తి మార్గంలోని ఖాళీ స్థలంలో ప్రజా ఆశీర్వాద సభకు స్థలాన్ని ఎంపిక చేశారు. పనులు త్వరగా పూర్తి చేసేలా నేలను చదును చేస్తున్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అశోక్‌గౌడ్, వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సాగర్, మాజీ ఎంపీటీసీ మల్లేశ్‌యాదవ్ సభా స్థలిలో జరుగుతున్న పనులను పరిశీలించారు.

## బగలాముఖి శక్తిపీఠంలో అమావాస్య పూజలు



పూజలు చేస్తున్న ఉపాసకుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ

శివ్వంపేట, నవంబర్ 13: మండల కేంద్రమైన శివ్వంపేటలోని బగలాముఖి శక్తిపీఠంలో సోమవారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో బగలాముఖి మహామంత్ర హవనము నిర్వహించారు. అమ్మవారిని పీతవర్ణ వస్త్రాలు, పీతవర్ణ పుష్పాలతో ప్రత్యేకంగా అలకరించి పూజలు చేశారు. అమ్మవారికి హరిద్రార్చన, అభిషేకం, శతసహస్ర నామార్చన, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు పబ్బ అంజయ్య-రామవ్వల జ్ఞాపకార్థం జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అన్నదానం చేశారు.

# బీఆర్‌ఎస్‌లో చేరికల జోష్

- కొల్చారంలో బీజేపీకి షాక్
- గులాబీ కండువా కప్పుకున్న నాయకులు

కొల్చారం, నవంబర్ 13: కొల్చారం మండలంలో బీజేపీకి షాక్ తగిలింది. ఎనగండ్ల శక్తి కేంద్రం ఇన్‌చార్జి సిద్దిరాం రెడ్డి, బూత్ అధ్యక్షుడు బి.జనార్దన్‌గౌడ్, బూత్ అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రెడ్డి, బీజేపీ మండల కార్యదర్శి సత్యనారాయణ, ఏటిగడ్డమాందాపూర్ బూత్ అధ్యక్షుడు ఎలకుర్తి నగేశ్, వార్డు సభ్యుడు వి.రాజు, గంపల వెంకటి, గునుకుల బాగేశ్, బిక్కనూరి రాజగౌడ్, మంగళి లింగం, రమేశ్, హైమద్ పాషా, మంగలి యాదయ్య, మంగలి సచిన్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి సమక్షంలో సోమవారం కొల్చారంలోని ఓ ఫంక్షన్‌హాలులో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, మాజీ ఉపసర్పంచ్ సాయిబాబాగౌడ్, నాయకులు కాశినాథ్, శ్రీనివాస్‌గౌడ్, రాములు చారి ఉన్నారు.



ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బీజేపీ నేతలు

## ప్రతిపక్షాలకు ఓట్లు అడిగే హక్కు లేదు



ఉసిరికపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

శివ్వంపేట, నవంబర్ 13: నిరంతరం అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు గ్రామాల్లో ఓట్లు అడిగే హక్కు లేదని శివ్వంపేట బీఆర్‌ఎస్ శ్రేణులు అన్నారు. సోమవారం బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ ఆధ్వర్యంలో శివ్వంపేట మండలం పోతులబొగుడ, పాంబండ, ఉసిరికపల్లి, శంకర్ తండా, ఛౌర్యతండా, భీమ్లతండాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందని, రాష్ట్రంలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందాయని తెలిపారు. మరోసారి అధికారం ఇస్తే ఊహకందని పథకాలు ప్రవేశపెట్టి బంగారు తెలంగాణగా మారుస్తారన్నారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రచారానికి మంచి స్పందన వస్తున్నదని, కార్యకర్తలు, నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరె వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, సీనియర్ నాయకులు మాధవరెడ్డి, కృష్ణారావు, పిట్ల సత్యనారాయణ, రవినాయక్, సర్పంచ్‌లు హరికిషన్‌రావు, బాబూరావు, తలారి శివులు, చెన్నానాయక్, ఎంపీటీసీలు సత్తిరెడ్డి, నర్సింహారెడ్డి, ఇందిరాశ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ సిలువేరు ఆంజనేయులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

## టవర్ ఎక్కిన యువకుడు



టవరెక్కిన యువకుడితో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం, నవంబర్ 13: కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి తండాకు చెందిన గిరిజన యువకుడు కొల్చారం పోలీస్‌స్టేషన్ ఎదుట టవర్ ఎక్కడంతో కొల్చారంలో ఉత్కంఠ నెలకొంది. పోతిరెడ్డిపల్లి తండాకు చెందిన దేవీసింగ్ మద్యానికి బానిసై తరచూ అతని భార్య శిరీషను కొడుతుంటాడు. ఈ విషయంలో తరచూ ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం కూడా మద్యం మత్తులో తన భార్య శిరీషను చితకబాదడంతో ఆమె పుట్టింటికి వెళ్లి తన తల్లిని తీసుకొని వచ్చింది. సోమవారం ఉదయం శిరీషను, ఆమె తల్లిని కూడా కొట్టడంతో వారు కొల్చారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కొల్చారం పోలీసులు దేవీసింగ్‌ను స్టేషన్‌కు పిలిచి మందలించారు. తనదేమి తప్పులేదు అంటూ స్టేషన్ ఎదుట ఉన్న టవర్ ఎక్కాడు. దీంతో కొల్చారంలో ఉత్కంఠ నెలకొంది. అంతలోనే ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అక్కడ ఆగి టవర్ ఎక్కిన వ్యక్తికి నచ్చ జెప్పడంతో దిగి వచ్చాడు. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## సునీతారెడ్డి గెలుపుతో అభివృద్ధి సాధ్యం

కొల్చారం, నవంబర్ 13: బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి గెలుపు.. అభివృద్ధికి మలుపు అని కిష్టాపూర్ సర్పంచ్ గోదావరి అన్నారు. కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నాగరాజు, కర్రె నారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

నర్సాపూర్, నవంబర్ 13: నర్సాపూర్ మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునితాలక్ష్మారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మురం చేశారు. సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నయామొద్దీన్ ఆధ్వర్యంలో 6, 7వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి సునితాలక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అశోక్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు రావుఫ్, బీఆర్‌ఎస్ నాయకులు జగదీశ్, నాగరాజుగౌడ్, దావూద్, ఆంజనేయులు గౌడ్, నగేశ్, కృపాచారి, మానయ్య, సాగర్, షేక్‌హుస్సేన్ ఉన్నారు.



ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్

# బీఆర్‌ఎస్‌కు అన్నివర్గాల ప్రజల మద్దతు



బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డితో కొప్పులపల్లి గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు



మాసాయిపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

- జోరుగా బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం
- సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో చేరికలు

వెల్దుర్తి, నవంబర్ 13: నామినేషన్ల పర్వం ముగియడంతో ప్రచారం జోరందుకుంది. గ్రామగ్రామాన బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్నారు. పలు గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు, యువకులు గులాబీ కండువా కప్పుకొని పార్టీలో జోష్ నింపుతున్నారు. మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువా కప్పి సునీతాలక్ష్మారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ గెలుపునకు నిరంతరం కృషి చేయాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయన్నారు. వెల్దుర్తి, మాసాయిపేటలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. సోమవారం వెల్దుర్తిలో ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌చందర్, శేఖాగౌడ్, సంజీవ్‌గౌడ్, శాఖారం శ్రీను, గంగాధర్, శ్రవణ్, అశోక్‌గౌడ్, వెంకటేశం, సత్యనారాయణ, పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాసాయిపేటలో మాజీ ఎంపీటీసీ సిద్దిరాములుగౌడ్, మాజీ సర్పంచ్ నాగరాజు, సొసైటీ డైరెక్టర్ నర్సింహులు ఆధ్వర్యంలో నాయకులు పవన్, రమేశ్, దుర్గాపతి, శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం చేశారు.